# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

బుధవారం 20 ఆగస్టు 2025 పేజీలు 8


## పంట నష్టపోయిన రైతులకు మంత్రి జూపల్లి గుడ్ న్యూస్



హైదరాబాద్ పెన్ పవర్:రాష్ట్రంలో కురుస్తోన్న భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు గుడ్ న్యూస్ చెప్పారు మంత్రి జూపల్లి కృష్ణారావు. జిల్లా ఇంచార్జ్ మంత్రి హోదాలో మంగళవారం (ఆగస్ట్ 19) ఆయన ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. వర్షాలు, వరదల వల్ల జరిగిన

-5లో

మల్లంపేట్ రోడ్లపై చెన్నం చెరువు నీటిలో స్థానికులు, వాహన దారులు..



# మల్లంపేట్‌లో రహదారి జలమయం

### చెన్నం చెరువు ఆక్రమణలకు గురై.. రోడ్లపై నీరు ప్రవాహించి ఇబ్బందులు..

-2లో

- అధికారుల నిర్లక్ష్యం చెరువుల్లోకి డ్రైనేజీ నీరు మళ్లింపుతో వరదలో మల్లంపేట్..
- చెరువుల్లోకి డ్రైనేజీ నీటి విడుదలతో మురికి కూపంగా మారుతున్న చెరువులు..
- భూగర్భజలాలు కలుషితమై బోరుబావుల్లో నీరు డ్రైనేజీ దుర్గంధంపు వాసనలు..
- నిజాంపేట్ కార్పోరేషన్ పరిధిలోని డ్రైనేజీ నీటితో మల్లంపేట్ వాసులకు ఇబ్బందులు..
- నిజాంపేట్ మొండికుంట మీదుగా మల్లంపేట్ కొత్తకుంట చెరువులోకి డ్రైనేజీ..
- చివరికి చెన్నం చెరువులోకి చేరిన డ్రైనేజీ నీటితో పాటు వర్షం నీరు చేరడంతో సమస్య.
- సమస్య పరిష్కరించాలని కాలనీ వాసులతో బీజేపీ నేత ఎంబరి ఆంజనేయులు నిరసన..

జేసిబితో స్థానిక బీజేపీ నేత ఆంజనేయులు, నీటిని మళ్ళించే ప్రయత్నం..



# కూల్చివేతలను అడ్డుకున్న కబ్జాదారులు..!

సర్వే నెంబర్ 307 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు..



### గాజులరామారం సర్వే నెంబర్ 307లో అక్రమ నిర్మాణాలు..

- కుత్బుల్లాపూర్ మండలం దేవేందర్ నగర్ ఎస్ఎఫ్‌సి భూమిలో గాలి పోచమ్మ బస్తీ..
- కబ్జాదారుడు టిప్పర్ నర్సిమ్మ అక్రమ కట్టడాల కూల్చివేతలకు వెళ్ళిన రెవెన్యూ..
- చర్యలు తీసుకోకుండా, కబ్జాదారుడు నర్సిమ్మ అడ్డుకున్నాడన్న ఆర్ఐ..
- ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్ళి పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్న ఆర్ఐ ఖలీమ్..

ఏదిఏమైనప్పటికీ గాజులరామారం దేవేందర్ నగర్‌లోని ప్రభుత్వ భూముల కబ్జాలపై గతంలో భారీ కూల్చివేతలు చేపట్టి, పీడియాక్ట్ కేసులు నమోదు చేసినప్పటికీ, కబ్జాదారుల్లో మార్పు రావడం లేదు.. ప్రభుత్వ భూముల కబ్జాలతో సులభంగా డబ్బు సంపాదనకు అలవాటు పడిన కబ్జాదారులను, ప్రోత్సహించి, గతంలో ఓ ఆర్ఐ సహా ముగ్గురు విఆర్ఏలు సస్పెండ్ అయిన సంగతి తెలిసిందే.. గతంలో సస్పెండ్ అయిన ఆర్ఐ సుమారు రూ.70 కోట్ల వరకు లంచాలు తీసుకున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై అప్పటి కలెక్టర్ అమోయ్ కుమార్ సస్పెండ్ చేశారు.. కబ్జాదారులపై కఠిన చర్యలతో పాటు, అక్రమ నిర్మాణాలు పూర్తిగా కూల్చేస్తే ఈ సమస్య వచ్చేదికాదు.. కానీ కొందరు రాజకీయ నాయకుల సిఫార్సులతో తూతూ మంత్రంగా మొక్కుబడి చర్యలు చేపట్టడం, కబ్జాదారులకు మరింత అలుసుగా తీసుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి.. మంగళవారం చర్యలు తీసుకోకుండా వెనుదిరిగిన రెవెన్యూ అధికారులు, పోలీస్ ప్రొటెక్షన్‌తో మళ్ళీ చర్యలకు వెళ్తారా..? లేక నేతల సిఫార్సులతో సైలెంట్ అవుతారో వేచిచూడాలి



దేవేందర్ నగర్ కట్ట మైసమ్మ బస్తీలో అక్రమ నిర్మాణం..

-3లో

# మోదీ అంటే భయమా లేక భక్తా?

### పార్లమెంట్ లో బీఆర్ఎస్ ఎంపీలు పత్తా లేకుండా పోయారు

- తెలంగాణకు యూరియాను మోదీ అడ్డుకుంటున్నారన్న రేవంత్ రెడ్డి
- ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రం స్పందించడం లేదని ఆవేదన
- మోదీ భజనలో తెలంగాణ కేంద్ర మంత్రులు బిజీ అని విమర్శ



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ రైతాంగం విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఆరోపించారు. రాష్ట్రానికి అవసరమైన యూరియా సరఫరాను ప్రధాని మోదీ ఉద్దేశపూర్వకంగానే అడ్డుకుంటున్నారని, ఇది తెలంగాణపై ఆయనకున్న వివక్షకు నిదర్శనమని విమర్శించారు.రాష్ట్ర రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, సరిపడా యూరియాను పంపించాలని లేఖలు, విజ్ఞప్తుల రూపంలో ఎన్నిసార్లు కోరినా

-5లో

# మల్లంపేట్‌లో రహదారి జలమయం

## చెన్నం చెరువు ఆక్రమణలకు గురై.. రోడ్లపై నీరు ప్రవహించి ఇబ్బందులు..

దుర్గంధం వెదజల్లే డ్రైనేజీ మురికి నీటి ప్రవాహంతో మల్లంపేట్‌లో ఇండ్లు మునిగిపోయిన ఘటనలతో సొంతింటిని సైతం ఖాళీచేసి అద్దె ఇటికి వెళ్ళారు.. మరికొన్ని కాలనీల్లో భూగర్భజలాలు కలుషితమై బోరు బావుల్లోనూ డ్రైనేజీ నీరు వస్తుండటంతో పలు కాలనీల ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు.. ఈ సమస్య పరిష్కరించాలని,స్థానిక ప్రజలు రోడ్డుపై ప్లకార్డుల ప్రదర్శనతో నిరసనలు కూడా తెలియజేశారు.. గొలుసుకట్టు కాలువల అనుసంధానంతో చెరువుల్లోకి సర్ప్లస్ నీరు చేరుతుందో లేదో కానీ..! పలు కాలనీలకు చెందిన, డ్రైనేజీ నీరు మాత్రం మూడు చెరువుల మీదుగా ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రవహిస్తుంది.. ఈ మురుగు నీటి ప్రవాహపు సమస్య మంగళవారం కురిసిన వర్షానికి, మల్లంపేట్ చెన్నం చెరువు నుండి "బాచుపల్లి-మల్లంపేట్" రహదారిపై ప్రవహించే నీటితో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.. స్థానిక బీజేపీ నేత చొరవ చూపి జేసిబి సహాయంతో సమస్యకు తాత్కాలిక పరిష్కారం చూపారు..

దుండిగల్, పెన్ పవర్, ఆగష్టు 19:



మల్లంపేట్ రోడ్లపై చెన్నం చెరువు నీటిలో స్థానికులు, వాహన దారులు..




నిజాంపేట్ కార్పోరేషన్ అధికారుల నిర్వాకం.. దుండిగల్ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం మల్లంపేట్‌లోని పలు కాలనీలు జలమయం అయ్యాయి.. సమస్యను తక్షణమే పరిష్కరించాలని కొద్ది రోజుల క్రితం స్థానిక బీజేపీ నాయకుడు ఎంబరి ఆంజనేయులు, ఆధ్వర్యంలో స్థానికులతో కలిసి ప్ల కార్డుల ప్రదర్శనతో నిరసన తెలియజేశారు.. సంబంధిత అధికారులకు, హైడ్రాకు సమస్యను వివరించి, వినతిపత్రాలు అందజేశారు.. అయినప్పటికీ అధికారులు పెడచెవిన పెట్టారు.. మరోవైపు ఇప్పటికే చెన్నం చెరువు భారీగా ఆక్రమణకు గురై, నీటి నిలువల సామర్థ్యం తగ్గింది.. దీనికి తోడు, పైనుండి మొండికుంట, కొత్తకుంట, చెరువుల్లో కలిసిన డ్రైనేజీ నీరుతో సహా వర్షపు నీరు ప్రవాహం పెరిగి, చెన్నం చెరువులోకి వరద ఉధృతి ఎక్కువైంది.. దీంతో సోమవారం రాత్రి నుండి మంగళవారం వరకు కురిసిన ఎడతెరిపి లేని వర్షానికి చెన్నం చెరువు సామర్థ్యాన్ని మించి నీరు చేరడంతో, సర్ప్లస్ వాటర్ రోడ్లపై ప్రవహించి,మల్లంపేట్ పలు కాలనీలు జలమయం అయ్యాయి..

మల్లంపేట్ చెన్నం చెరువు, మామూలుగానే, వర్షాలు లేకపోయినా, డ్రైనేజీ నీటితో నిండు కుండలా ఉంటుంది..చెన్నం చెరువు దాదాపు 10-15 ఎకరాలు కబ్జాకు గురైనట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు..! ఇలాంటి భారీ వర్షాలతో వరద ఉధృతి పెరిగి, రోడ్లు జలమయం అవుతూ ప్రజలు సమస్యలు ఎదుర్కొన్నారు.. ఈ మురికినీటి ప్రవాహం ఏరులై పారుతంది.. డ్రైనేజీ నీరుతో బోరుబావులు కలుషితమై నీటి సమస్య నెలకొంటుంది.. ఇప్పటికైనా అధికారులు స్పందించి ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు..

## వాహన దారుల అవస్థలు..

దుండిగల్ మున్సిపల్ పరిధి మల్లంపేట్ చెన్నం చెరువుకు వరద తాకిడితో చెరువు దిగువ భాగంలో ఉన్న "బాచుపల్లి- మల్లంపేట్" రహదారి పూర్తిగా జలమయం అయింది.. ఇప్పటికే డ్రైనేజీ సమస్యతో, మల్లంపేట్ ప్రజలు సతమతం అవుతున్న నేపథ్యంలో, మూలిగే నక్కమీద తాటిపండు పడిన చందంగా, ఎడతెరిపి లేని వర్షం కారణంగా, చెన్నం చెరువు నుండి వెలువడే "సర్ప్లస్" వాటర్ రోడ్లపై మోకాళ్ళ లోతు నీటి ప్రవాహం పాదచారులను, వాహనదారులను ఇబ్బందులకు గురిచేసింది.. మరోవైపు అనుమతులకు మించి అదనపు అంతస్తులతో అక్రమ కట్టడాలు వెలుస్తుండటం, డ్రైనేజీ నీటి సామర్థ్యం పెరిగి, మంచినీటి సరస్సులు సైతం మురికి కూపంగా మార్చుతున్నాయి.. చెరువుల్లో చేరిన డ్రైనేజీ నీటికి తోడు వర్షాలతో చెరువులు అలుగు నీరు కట్టుకాలువల ద్వారా, కింది చెరువులకు వెళ్ళాలి..! కానీ అధికారుల నిర్లక్ష్యంతో చెరువులతో పాటు, కట్టుకాలువలు కబ్జాకు గురై, అలుగునీటి నాలాల్లో ప్రవహించాల్సిన సర్ప్లస్ వాటర్ ఇలా రోడ్లపై, కాలనీల్లో ప్రవహించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు..




జలమయం అయిన అపార్ట్‌మెంట్..



జేసిబితో స్థానిక బీజేపీ నేత ఆంజనేయులు, నీటిని మళ్ళించే ప్రయత్నం..

# కూల్చివేతలను అడ్డుకున్న కబ్జాదారులు..!



సర్వే నెంబర్ 307 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు..

## గాజులరామారం సర్వే నెంబర్ 307లో అక్రమ నిర్మాణాలు..

- కుత్బుల్లాపూర్ మండలం దేవేందర్ నగర్ ఎస్ఎఫ్సి భూమిలో గాలి పోచమ్మ బస్తీ..
- కబ్జాదారుడు టిప్పర్ నర్సిమ్మ అక్రమ కట్టడాల కూల్చివేతలకు వెళ్ళిన రెవెన్యూ..
- చర్యలు తీసుకోకుండా, కబ్జాదారుడు నర్సిమ్మ అడ్డుకున్నాడన్న ఆర్ఐ..
- ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్ళి పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్న ఆర్ఐ ఖలీమ్..



దేవేందర్ నగర్ కట్ట మైసమ్మ బస్తీలో అక్రమ నిర్మాణం..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, ఆగష్టు 19:**

ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలపై, చర్యలకు వెళ్ళిన కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులను కబ్జాదారులు అడ్డుకోవడంతో వెనుదిరిగినట్టు, ఆ ఏరియా ఆర్ఐ ఖలీమ్ తెలిపారు.. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం సర్వే నెంబర్.307 స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ సంస్థకు కేటాయించిన స్థలంలో గాలిపోచమ్మ బస్తీని నిర్మించిన కబ్జాదారుడు నర్సింమ్మపై గతంలోనే పలు ల్యాండ్ గ్రాబింగ్ కేసులు నమోదు అయ్యాయి.. ఏడాది క్రితం గాజులరామారంలోని సర్వే నెంబర్ 329, 342, 307, ప్రభుత్వ భూముల కబ్జాలకు గాను కొందరిపై పీడీయాక్ట్ కేసులు నమోదయ్యాయి.. ఈ భూకబ్జా కేసులో నిందితుడు అయిన గాలిపోచమ్మ బస్తీ నిర్మాణ దారుడు.. టిప్పర్ నర్సిమ్మ క్వారీలు పూడ్చేసి, అక్రమ నిర్మాణాలు చేపట్టాడు.. స్థానికుల ఫిర్యాదుతో సమాచారం అందుకున్న కుత్బుల్లాపూర్ మండలం ఆర్ఐ ఖలీమ్ రెవెన్యూ సిబ్బందితో జేసిబి తీసుకుని మంగళవారం కూల్చివేతలకు వెళ్ళగా, కబ్జాదారుడు నర్సిమ్మ అడ్డుకున్నట్లు ఆర్ఐ తెలిపారు.. చర్యలు తీసుకోకుండానే వెనుదిరిగిన రెవెన్యూ అధికారులు పోలీస్ ప్రొటెక్షన్ కోసం జగద్గిరిగుట్ట పోలీసులకు ప్రాథమికంగా సమాచారం ఇచ్చామని, ఆర్ఐ ఖలీమ్ పెన్ పవర్ ప్రతినిధితో తెలిపారు.. తహశీల్దార్ అందుబాటులో లేని కారణంగా, నేడు ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్ళి, కబ్జాదారునిపై కేసు నమోదుకు, కూల్చివేతలకు, పోలీస్ ప్రొటెక్షన్ కోరనున్నట్లు ఆర్ఐ పేర్కొన్నారు..

ఏదిఏమైనప్పటికీ గాజులరామారం దేవేందర్ నగర్‌లోని ప్రభుత్వ భూముల కబ్జాలపై గతంలో భారీ కూల్చివేతలు చేపట్టి, పీడియాక్ట్ కేసులు నమోదు చేసినప్పటికీ, కబ్జాదారుల్లో మార్పు రావడం లేదు.. ప్రభుత్వ భూముల కబ్జాలతో సులభంగా డబ్బు సంపాదనకు అలవాటు పడిన కబ్జాదారులను, ప్రోత్సహించి, గతంలో ఓ ఆర్ఐ సహా ముగ్గురు విఆర్ఏలు సస్పెండ్ అయిన సంగతి తెలిసిందే.. గతంలో సస్పెండ్ అయిన ఆర్ఐ సుమారు రూ.70 కోట్ల వరకు లంచాలు తీసుకున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై అప్పటి కలెక్టర్ అమోయ్ కుమార్ సస్పెండ్ చేశారు.. కబ్జాదారులపై కఠిన చర్యలతో పాటు, అక్రమ నిర్మాణాలు పూర్తిగా కూల్చేస్తే ఈ సమస్య వచ్చేదికాదు.. కానీ కొందరు రాజకీయ నాయకుల సిఫార్సులతో తూతూ మంత్రంగా మొక్కుబడి చర్యలు చేపట్టడం, కబ్జాదారులకు మరింత అలుసుగా తీసుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి.. మంగళవారం చర్యలు తీసుకోకుండా వెనుదిరిగిన రెవెన్యూ అధికారులు, పోలీస్ ప్రొటెక్షన్‌తో మళ్ళీ చర్యలకు వెళ్తారా..? లేక నేతల సిఫార్సులతో సైలెంట్ అవుతారో వేచిచూడాలి




కూల్చివేతలకు వెళ్ళిన రెవెన్యూ అధికారులను అడ్డుకున్న కబ్జాదారుడు..




రెవెన్యూ అధికారులను అడ్డుకున్న టిప్పర్ నర్సిమ్మ..

# బీఆర్ఎస్ దారెటు?... వైసీపీ వైఖరేంటి !: ఉప రాష్ట్రపతి ఎన్నికల వేళ హాట్ టాపిక్

- ఓటేస్తారా..? సైలెంట్ గా ఉంటారా..?
- ఎలక్టోరల్ కాలేజీలో బీఆర్ఎస్ కు 4 ఓట్లు
- వైసీపీ కి ఏడుగురు రాజ్యసభ ఎంపీలు
- ఇండియా కూటమి వైపా..? ఎన్డీఏకు మద్దతిస్తారా?
- జగన్ కు రక్షణమంత్రి రాజ్ నాథ్ ఫోన్ కాల్
- ఇప్పటి వరకు వైఖరి వెల్లడించని ఫ్యాన్ పార్టీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉప రాష్ట్రపతి ఎన్నికల వేళ యావత్ దేశం చూపు తెలుగు రాష్ట్రాల వైపు మళ్లింది. తెలంగాణలో బీఆర్ఎస్, ఆంధ్రప్రదేశ్ లోని వైసీపీ వైఖరి ఎలా ఉండబోతోందనే చర్చ మొదలైంది. ఉప రాష్ట్రపతి అనారోగ్య కారణాలతో ఇటీవలే రాజీనామా చేయడంతో ఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యంలో షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ ఇటీవలే నోటిఫికేషన్ కూడా ఇచ్చింది. మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ను ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా ప్రకటించారు. ఆయన నామినేషన్ వేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇదే తరుణంలో తెలంగాణకు చెందిన బీ సుదర్శన్ రెడ్డిని కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి రంగంలోకి దించుతున్నట్టు ప్రకటించింది. అయితే తెలంగాణను పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ పార్టీ, మొన్నటి వరకు ఏపీలో అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్డీఏ కూటమిలో కానీ, ఇండియా కూటమిలో కానీ లేవు. వైసీపీకి ఏడుగురు , బీఆర్ఎస్ కు నలుగురు రాజ్యసభ సభ్యులు ఉన్నారు. వీళ్లు ఎవరికి ఓటు వేయబోతున్నారనేది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. వైసీపీ తరపున వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబురావు, నిరంజన్ రెడ్డి, మేడ రఘనాథ్ రెడ్డి, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్? చంద్రబోస్, నత్వాని పరిమళ్ రాజ్యసభ సభ్యులుగా కొనసాగుతున్నారు. తెలంగాణ నుంచి బీఆర్ఎస్ తరపున వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావు, పార్థసారథి రెడ్డి, కేఆర్ సురేశ్ రెడ్డి ఎంపీలుగా కొనసాగుతున్నారు. వీళ్లు ఎవరికి ఓటేస్తారు.. ఈ రెండు పార్టీల నాయకత్వాలు ఎవరికి మద్దతిస్తాయనేది ఆసక్తికరంగా మారింది. 2022లో రాష్ట్రపతి ఎన్నికలు జరిగాయి. ఆ సమయంలో ఎన్డీఏ కూటమి తరపున ద్రౌపది ముర్ము, ఇండియా కూటమి తరపున మాజీ కేంద్ర మంత్రి యశ్వంత్ సిన్హా బరిలోకి దిగారు. ఆ సమయంలో అప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఇండియా కూటమి అభ్యర్థి సిన్హాకు మద్దతు ప్రకటించారు. ప్రచారం కోసం హైదరాబాద్ వచ్చిన సిన్హాకు ఘనస్వాగతం పలికారు. తాము అండగా ఉంటామంటూ భరోసా ఇచ్చారు. ప్రస్తుతం ఉప రాష్ట్రపతి ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి వైఖరిని తీసుకోబోతున్నారన్నది ఆసక్తికరంగా మారింది. బీజేపీలో పార్టీని విలీనం చేసేందుకు ప్రయత్నాలు జరిగాయనే ప్రచారం ఇటీవలి కాలంలో విస్తృతంగా జరిగింది. ఈ తరుణంలో కేసీఆర్, జగన్ ఎన్డీఏ వైపు అడుగులు వేస్తారా..? ఇండియా కూటమికి జై కొడతారా..? లేదా తటస్థంగా ఉంటారా..? అన్నది ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉండగా రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఏపీ మాజీ సీఎం జగన్ కు కాల్ చేసి మద్దతు కోరారు. దీనిపై వైసీపీ వైఖరిని ప్రకటించాల్సి ఉంది.

## యూరియా తగ్గింది..సమస్య పెరిగింది...
## లోక్ సభలో పెద్దపల్లి ఎంపీ నిరసన




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణకు సరిపడా యూరియా సరఫరా చేయకపోవడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని, తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద పల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లోక్ సభలో నిరసన తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఇవాళ లోక్ సభలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా 'యూరియా తగ్గింది.. తెలంగాణ రైతులకు సమస్య పెరిగింది' అనే ప్లకార్డు పట్టుకొని పోడియం వైపు దూసుకెళ్లారు. ఈ క్రమంలో ఎంపీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో కాసేపు సభ వాయిదా పడింది. అనంతరం ఎంపీలు పార్లమెంటు ఆవరణలో వయనాడ్ ఎంపీ, ఏఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీతో కలిసి ఆందోళన చేశారు. రాష్ట్రానికి తక్షణం యూరియా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యసభలోని బీఆర్ఎస్ ఎంపీలు, లోక్ సభలో ఉన్న బీజేపీ ఎంపీలు స్పందించపోవడం గమనార్హం.

## రూ.50 వేలు తీసుకుంటూ దొరికిపోయిన మహిళా తహసీల్దార్

- రంగారెడ్డి జిల్లా ఆమనగల్‌లో ఏసీబీ దాడులు
- రూ.50 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ తహసీల్దార్ లలిత
- తహసీల్దార్‌తో పాటు మండల సర్వేయర్ రవి కూడా అరెస్ట్
- భూమి రికార్డుల సవరణకు రూ.లక్ష డిమాండ్ చేసిన అధికారులు
- ఇప్పటికే రూ.50 వేలు వసూలు చేసి, రెండో విడత తీసుకుంటూ దొరికిపోయిన వైనం
- లంచం అడిగితే 1064కు కాల్ చేయాలని ప్రజలకు ఏసీబీ సూచన



**హైదరాబాద్ పెన్ పవర్:** రెవెన్యూ కార్యాలయాల్లో లంచగొండితనం ఆగడం లేదు. తాజాగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంలో ఒక మహిళా తహసీల్దార్, సర్వేయర్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. భూమి రికార్డుల సవరణ కోసం ఓ వ్యక్తి నుంచి రూ. 50,000 తీసుకుంటుండగా అధికారులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఆమనగల్ మండలానికి చెందిన ఓ వ్యక్తి తన అమ్మమ్మ పేరు మీద ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ చేయించడానికి, రికార్డులలోని తప్పులను సరిచేయడానికి స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించారు. ఈ పని పూర్తి చేయడానికి తహసీల్దార్ చింతకింది లలిత, మండల సర్వేయర్ కోట రవి కలిసి బాధితుడి నుంచి రూ. 1,00,000 లంచం డిమాండ్ చేశారు. ఇప్పటికే వారి ఒత్తిడితో బాధితుడు రూ. 50,000 చెల్లించారు. మిగిలిన రూ. 50,000 కోసం వారు వేధిస్తుండటంతో, బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు.. మంగళవారం తహసీల్దార్, సర్వేయర్ మిగిలిన రూ. 50,000 లంచం తీసుకుంటుండగా వారిని పట్టుకున్నారు.

**లంచం అడిగితే ఫిర్యాదు చేయండి: ఏసీబీ**

ఏసీబీ అధికారులు ప్రజలకు కీలక సూచన చేశారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా లంచం డిమాండ్ చేస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. టోల్ ఫ్రీ నెంబర్ 1064కు కాల్ చేసి లేదా వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (Telangana ACB), ఎక్స్ (@TelanganaACB) వంటి సామాజిక మాధ్యమాల ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

## పంట నష్టపోయిన రైతులకు మంత్రి జూపల్లి గుడ్ న్యూస్

- మొదటి పేజీ తరువాయి

పంట నష్టం గురించి అధికారులతో చర్చించారు. అనంతరం మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడుతూ.. భారీ వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతి ఎకరాకు రూ.10 వేల నష్టపరిహారం ఇస్తామని ప్రకటించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పంట నష్టపోతే రైతులకు ఎప్పుడూ నష్టపరిహారం ఇవ్వలేదని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మానవతాదృక్పథంతో ఎకరాకు పదివేలు ఇవ్వాలని నిర్ణయించిందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వల్ల భారీ నష్టం సంభవించిందని.. రోడ్లు, పంట పొలాలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. పలుచోట్ల విద్యుత్ స్థంబాలు కూలిపోయాయని.. పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించామని చెప్పారు మంత్రి జూపల్లి. భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులు మంత్రి జూపల్లి ప్రకటనతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## మోదీ అంటే భయమా లేక భక్తా?

- మొదటి పేజీ తరువాయి

కేంద్రం నుంచి స్పందన రావడం లేదని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఈ మొండి వైఖరిని తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటులో గట్టిగా ఎండగట్టారని ఆయన ప్రశంసించారు. ఈ విషయంలో తెలంగాణ ఎంపీలకు మద్దతుగా నిలిచి, రైతుల పక్షాన గొంతు విప్పిన ఎంపీ ప్రియాంక గాంధీకి ఆయన 'ఎక్స్' వేదికగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.


ఈ సందర్భంగా రాష్ట్రం నుంచి కేంద్రంలో మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లపైనా రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాష్ట్ర రైతాంగానికి అండగా నిలవాల్సిన వారు, తమ బాధ్యతను మరిచి కేవలం మోదీ భజనకే పరిమితమయ్యారని దుయ్యబట్టారు. మరోవైపు, బీఆర్ఎస్ ఎంపీల తీరుపైనా ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "గల్లీలో లొల్లి చేసే బీఆర్ఎస్ నేతలు, ఢిల్లీలో రైతుల సమస్యలపై మోదీని ప్రశ్నించడానికి ఎందుకు ముందుకు రావడం లేదు? మోదీ అంటే భయమా లేక భక్తా?" అని సీఎం నిలదీశారు. రైతుల కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన సమయంలో పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలు కనిపించకుండా పోయారని ఆయన ఎద్దేవా చేశారు.

## ఒక ఐఏఎస్ అధికారిణి, ఒక ఐపీఎస్ అధికారిపై కేంద్రానికి బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ వివాదం సివిల్ సర్వెంట్ల చుట్టూ తిరుగుతోంది. రాష్ట్రానికి చెందిన ఇద్దరు సీనియర్ అధికారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతలు కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఈరోజు ఢిల్లీలో కేంద్ర సిబ్బంది, ప్రజా వ్యవహారాల శాఖ మంత్రి జితేంద్ర ప్రసాద్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. వివరాల్లోకి వెళితే... ఐఏఎస్ అధికారిణి దాసరి హరిచందన, ఐపీఎస్ అధికారి డీఎస్ చౌహాన్ అధికార కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా పనిచేస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపించింది. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారని తమ ఫిర్యాదులో పేర్కొంది. అధికారులు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాల్సి ఉన్నప్పటికీ, అందుకు భిన్నంగా ప్రవర్తిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు ఆక్షేపించారు. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతలు కె. సురేశ్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర నేతృత్వంలోని బృందం కేంద్రమంత్రిని కలిసింది. ఈ బృందంలో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉన్నారు. ఆ ఇద్దరు అధికారులపై ఆల్ ఇండియా సర్వీస్ ప్రవర్తనా నియమావళి ప్రకారం తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# రామంతాపూర్ విద్యుత్ షాక్ ఘటనపై HRC సీరియస్.. సుమోటోగా కేసు స్వీకరణ





**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ రామంతపూర్‌లో శ్రీ కృష్ణుని శోభాయాత్రలో రథానికి కరెంట్? తీగలు తగిలి షాక్? కొట్టడంతో ఆరుగురు మృతి చెందిన ఘటనపై %ఎ=జ% (హ్యూమన్ రైట్స్ కమిషన్) సీరియస్ అయింది. సుమోటోగా కేసును స్వీకరించింది. హైదరాబాద్ రామంతపూర్‌లో కృష్ణ జన్మాష్టమి శోభ యాత్రలో ఆరుగురి ప్రాణాలు కోల్పోయిన ఘటన తీవ్ర విషాదకరమని HRC దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ దుర్ఘటనకు కారణం, అధికారుల నిర్లక్ష్యం, తక్షణ పరిష్కార చర్యలు, బాధితుల కుటుంబాలకు పరిహారం.. భద్రతా చర్యలపై సెప్టెంబర్ 22వ తేదీ లోపు సమగ్ర నివేదిక సమర్పించాలని TSSPDCL సీఎండీకి ఆదేశాలు జారీ చేసింది.

రామంతాపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకృష్ణుని జన్మాష్టమి సందర్భంగా రాత్రివేళ గోకుల్?నగర్?యాదవ సంఘం దగ్గర శోభాయాత్ర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వందలమంది యాదవులు, ఇతర కులస్తులు పాల్గొని పూజలు చేశారు. సంబురంగా పిల్లలతో ఉట్టి కొట్టే కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. రాత్రి 9 గంటలకు రథంలో శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఉంచి.. శోభాయాత్ర మొదలుపెట్టారు.

ఈ యాత్ర గోకుల్?నగర్?యాదవ సంఘం నుంచి ప్రారంభమై ఓల్డ్ రామంతాపూర్, ఆర్టీసీ కాలనీ, శారదనగర్ మీదుగా సాగింది. రాత్రి 12.15 గంటలకు గోకుల్ నగర్ యాదవ సంఘానికి చేరే క్రమంలో రథాన్ని లాగే వెహికల్ మొరాయించింది. ఎంతకీ స్టార్ట్ అవ్వకపోవడంతో దగ్గరలోనే ఉంది కదా అని సుమారు15 మంది రథాన్ని మండపానికి లాగే ప్రయత్నం చేశారు. అదే సమయంలో జోరుగా వర్షం పడుతున్నది.పై భాగంలో వేలాడుతున్న కేబుల్?వైర్‌కు తాకి రథం ముందుకు వెళ్లలేదు. దీంతో కర్రలతో ఆ కేబుల్ వైర్?ను పైకి లేపేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో మెయిన్ వైరు తెగి రథానికి తాకడంతో ముందు ఇనుప కడ్డీని లాగుతున్న ఐదుగురు ఎగిరిపడ్డారు. వారిని పట్టుకుని ఉన్న మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. కేబుల్?వైర్‌కు సపోర్టింగ్‌గా కట్టే జే వైరుకు రథం తాకిందని, ముందుకు వెళ్లనివ్వడంతో జే వైర్ తెగి ఎల్‌టీ కరెంట్?వైర్లకు తాకడంతో షాక్? కొట్టిందని స్థానికులు తెలిపారు. ఈ టైంలోనే రథంపై పూజారి, ఇతర వ్యక్తులు ఉన్నా వారికి ప్రాణాపాయం తప్పింది. ముందు భాగం కాకుండా మిగతా చోట్ల పట్టుకున్నవారెవరికీ షాక్?కొట్టలేదు. ఈ దుర్ఘటనలో కరెంట్ షాక్ తగిలి మొత్తం ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు.

# ఇదేమి లెక్కో తెలుసుకోండి : GST తీసేస్తే.. ఇన్సూరెన్స్ పాలసీ ప్రీమియం పెరుగుతుందా..?




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రధాని మోడీ స్వాతంత్ర్య దినోత్సవ రోజున చేసిన జీఎస్టీ మార్పుల ప్రకటన భారతీయ స్టాక్ మార్కెట్లలో బుల్ ర్యాలీని ప్రేరేపించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే గృహోపకరణాల నుంచి సిమెంట్ వరకు ఏఏ రంగాలపై ఎలాంటి ప్రయోజనం పొందొచ్చనే విషయాల గురించి ప్రజలు అర్థం చేసుకున్నారు. ఏఏ వస్తువులు లేదా సేవల రేట్లు గతంలో కంటే తగ్గుతాయని చాలా మంది భేరీజు వేసుకుంటున్నారు. అయితే చాలా కాలంగా ఇన్సూరెన్స్ ఇండస్ట్రీతో పాటు ప్రజల నుంచి ఉన్న అతిపెద్ద డిమాండ్ ఇన్సూరెన్స్ ఉత్పత్తులపై ఉన్న జీఎస్టీ రేట్లను తగ్గించాలన్నదే. కరోనా తర్వాత దేశంలో ప్రజలు ఎక్కువగా హెల్త్ ఇన్సూరెన్స్, టర్మ్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్ ఉత్పత్తుల కొనుగోలుకు ఆసక్తి చూపటంతో కంపెనీలు కూడా జీఎస్టీని తగ్గించాలని కేంద్రాన్ని కోరుతున్నాయి. అయితే ఇటీవల ప్రధాని మోడీ ప్రకటన ప్రకారం రానున్న కాలంలో ఇన్సూరెన్స్ ఉత్పత్తులపై జీఎస్టీ రేటు 5 శాతం లేదా సున్నా శాతంగా ఉండొచ్చని తెలుస్తోంది. దీని వల్ల ప్రజలు సాధారణంగా తాము చెల్లించే ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గుతుందని అనుకుంటారు కానీ వాస్తవానికి ఇది వారు చెల్లించే ప్రీమియంలను గతంలో కంటే పెంచుతుందని ఇన్సూరెన్స్ రంగంలోని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### జీఎస్టీ తగ్గింపుతో ఇన్సూరెన్స్ ఖరీదుగా ఎందుకు మారుతుంది..?

అసలు తగ్గాల్సిన ప్రీమియం జీఎస్టీ తగ్గింపుతో ఎందుకు పెరుగుతుందనే అనుమానం మీకు కూడా కలిగి ఉండొచ్చు. దీనికి అసలు కారణాన్ని పరిశీలిస్తే.. ప్రభుత్వం ఇన్సూరెన్స్ ఉత్పత్తులపై జీఎస్టీని 5 శాతానికి లేదా సున్నా శాతానికి తగ్గించినప్పుడు కంపెనీలు ఎలాంటి ఇన్ పుట్ టాక్స్ క్రెడిట్ పొందటానికి అర్హులు కావు. అంటే ప్రస్తుతం ఉన్న జీఎస్టీ రేట్లలో పొందుతున్న టాక్స్ క్రెడిట్ ఆగిపోతుంది. దీంతో కంపెనీలు ఆదాయాల తగ్గుదలను చూస్తాయని నిపుణులు చెబుతున్నారు. అందువల్ల ఒకవేళ జీఎస్టీ తగ్గిస్తే తమ ఆదాయ మార్జిన్లు అంటే లాభాలు తగ్గకుండా నివారించటానికి పాలసీ ప్రీమియంలను పెంచాల్సి ఉంటుంది ఇన్సూరెన్స్ సంస్థలు. అంటే ఇక్కడ బెనిఫిట్ పూర్తిగా రివర్స్ అవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఈ ఏడాది జూలైలో కేంద్ర ప్రభుత్వ మంత్రులతో ఏర్పాటు చేసిన కమిటీ బృందం సీనియర్ సిటిజన్లకు సంబంధించిన టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలపై జీఎస్టీని సున్నాకు తగ్గించాలని సిఫార్సు చేసింది. దీనికి ముందు ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ సంస్థ ఐఆర్డీఏ కూడా అభిప్రాయాన్ని సేకరించింది. మొత్తానికి జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలను పాలసీదారులకు అందించకపోగా కొత్తగా ఖర్చులను పెంచవచ్చని నిపుణులు అంటున్నారు. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటానికి ముందు కంపెనీల నుంచి కూడా అభిప్రాయం సేకరించే అవకాశాలు కూడా ఉన్నాయని వారు అంటున్నారు.

## టాలీవుడ్ సమ్మె.. ఫిల్మ్ ఛాంబర్‌లో నిర్మాతలు, ఫెడరేషన్ సభ్యుల కీలక భేటీ.. పరిష్కారంపై ఉత్కంఠ.




**హైదరాబాద్ పెన్ పవర్:**ఈ నేపథ్యంలో ఫిల్మ్ ఛాంబర్ లో నిర్మాతలు, ఫెడరేషన్ సభ్యులు ఛాంబర్ ప్రతినిధులతో సమావేశమైయ్యారు. ఈ భేటీకి పలువురు నిర్మాతలతో పాటు కో ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ వీరశంకర్, ఫెడరేషన్ నుంచి అనిల్, అమ్మిరాజు, అలెక్స్ హాజరయ్యారు. ఫిల్మ్ ఛాంబర్ ప్రెసిడెంట్ భరత్ భూషన్, సెక్రటరీ దామోదర్ ప్రసాద్ తో చర్చలు జరుపుతున్నారు. నిర్మాతల షరతులు, కార్మికుల డిమాండ్లపై చర్చిస్తున్నారు.ఇప్పటికే నాలుగు డిమాండ్లను నిర్మాతల ముందుంచింది ఫిల్మ్ ఫెడరేషన్. అన్ని యూనియన్లకు సమానంగా వేతనాలను పెంచాలని పట్టుబడుతున్నారు. మరో వైపు నిర్మాతల షరతుల్లో రెండింటిని కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. ఇవాళ్టి సమావేశంతోనైనా ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఫెడరేషన్ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వేతనాల పెంపు , డిమాండ్లపై ఫిల్మ్ ఛాంబర్ దే తుది నిర్ణయమని ప్రొడ్యూసర్స్ తెలిపారు. మరో వైపు ఫిలిం ఛాంబర్ లో సమావేశం అనంతరం .. ఫెడరేషన్ నేతలు చిరంజీవితో సమావేశం కానున్నారు. వేతనాల పెంపుపై నిర్మాతలు, కార్మికుల మధ్య జరిగిన చర్చల సారాంశాన్ని చిరంజీవికి ఫెడరేషన్ సభ్యులు వివరించనున్నారు. ఇవాళ్టి చర్చలతో ఓ కొలిక్కి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు ఫెడరేషన్ సభ్యులు.

## రష్యా ఉక్రెయిన్ చర్చల్లో కీలక పరిణామం.. జెలెన్ స్కీని కలిసేందుకు ఓకే చెప్పిన పుతిన్

**హైదరాబాద్ పెన్ పవర్:** మూడేళ్లుగా సాగుతోన్న రష్యా?ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. వరుసగా అమెరికా, ఉక్రెయిన్ దేశ అధ్యక్షులతో చర్చలు జరుపుతున్నారు. మొదట రష్యా ప్రెసిడెంట్ పుతిన్?తో భేటీ అయిన ట్రంప్.. ఆ తర్వాత ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో సమావేశమయ్యారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధం ఆపడమే ట్రంప్ వరుస భేటీలు నిర్వహిస్తున్న వేళ.. ఉక్రెయిన్ రష్యా యుద్ధ చర్చల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. రష్యా%-%ఉక్రెయిన్ యుద్ధం, కాల్పుల విరమణ, శాంతి ఒప్పందం గురించి నేరుగా జెలెన్ స్కీతో చర్చలు జరిపేందుకు పుతిన్ అంగీకరించారు. ఈ విషయాన్ని అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో వెల్లడించారు. ఫాక్స్ న్యూస్?కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మార్కో రూబియో మాట్లాడుతూ.. యుద్ధం గురించి చర్చించేందుకు జెలెన్స్కీని కలవడానికి పుతిన్ సూత్రప్రాయంగా అంగీకరించారని తెలిపారు. రెండు దేశాల మధ్య సుదీర్ఘ యుద్ధాన్ని ముగించే ప్రయత్నాలలో ఇదొక కీలక ముందడుగని అభిప్రాయం వ్యక్తం చేశారు. ట్రంప్?, పుతిన్ భేటీలో ఈ పరిణామం చోటు చేసుకుంది. జెలెన్ స్కీతో నేరుగా చర్చలు జరపాలని పుతిన్ ను ట్రంప్ కోరగా.. ఇందుకు రష్యా అధ్యక్షుడు అంగీకరించారని తెలిపారు. యుద్ధం మొదలైన మూడున్నర సంవత్సరాల్లో ఒక్కసారి కూడా పుతిన్, జెలెన్ స్కీ డైరెక్ట్ భేటీ కాలేదని గుర్తు చేశారు. శాంతి ఒప్పందంపై చర్చలు జరపడమే అంతిమ లక్ష్యంగా ట్రంప్, పుతిన్, జెలెన్స్కీల మధ్య భేటీ జరుగుతుందని.. ఈ త్రైపాక్షిక శిఖరాగ్ర సమావేశం ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు మార్కో రూబియో.ఇరుపక్షాల్లో ఎవరూ తక్షణ శాంతి ఒప్పందాన్ని ఆశించనప్పటికీ.. యుద్ధం ముగింపుకు చర్చలే కీలకమైన మలుపుగా మారుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికే పుతిన్, జెలెన్ స్కీలతో భేటీ అయిన ట్రంప్.. త్వరలోనే త్రైపాక్షిక సమావేశం నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు మార్కో రూబియో మాటలను భట్టి స్పష్టమైంది.

## శ్రీకాకుళంలో భర్తను చంపి నాటకమాడిన భార్య.. సీసీటీవీ ఫుటేజ్‌తో గుట్టురట్టు

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రియుడి మోజులో పడిన ఓ ఇల్లాలు, కట్టుకున్న భర్తనే అత్యంత కిరాతకంగా హత్య చేసింది. ఈ దారుణానికి వివాహేతర సంబంధమే కారణమని పోలీసులు తేల్చారు. హత్యను ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించినా, పోలీసుల లోతైన దర్యాప్తుతో అసలు నిజం వెలుగులోకి వచ్చింది. ఈ దారుణ ఘటన శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో చోటుచేసుకుంది.





పాతపట్నం మొండిగల వీధికి చెందిన నల్లి రాజు (స్థిరాస్తి వ్యాపారి)కి, మౌనికకు ఎనిమిదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. సజావుగా సాగుతున్న వీరి కాపురంలో వివాహేతర సంబంధం చిచ్చు రేపింది. అదే ప్రాంతానికి చెందిన ఉదయ్ కుమార్‌తో మౌనికకు అక్రమ సంబంధం ఏర్పడింది. ఈ విషయం భర్త రాజుకు తెలియడంతో ఇంట్లో తరచూ గొడవలు జరుగుతున్నాయి. దీంతో తమ బంధానికి అడ్డుగా ఉన్న భర్తను శాశ్వతంగా తొలగించుకోవాలని మౌనిక, ఆమె ప్రియుడు ఉదయ్ నిర్ణయించుకున్నారు.

ఇందుకు పక్కా ప్రణాళిక రచించారు. పథకంలో భాగంగా ఉదయ్ 10 నిద్రమాత్రలు తీసుకొచ్చి మౌనికకు ఇచ్చాడు. వాటి ప్రభావం ఎలా ఉంటుందో తెలుసుకునేందుకు, మొదటి రోజు భర్త తినే ఆహారంలో నాలుగు మాత్రలు కలిపింది. రాజు గాఢ నిద్రలోకి జారుకోవడంతో, మరుసటి రోజు హత్యకు రంగం సిద్ధం చేసింది. రెండో రోజు భోజనంలో మిగిలిన ఆరు నిద్రమాత్రలు కలిపి పెట్టగా, రాజు స్పృహ కోల్పోయాడు.

అర్ధరాత్రి సమయంలో మౌనిక తన ప్రియుడికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చింది. ఉదయ్, మరో వ్యక్తితో కలిసి వారి ఇంటికి చేరుకున్నాడు. ముగ్గురూ కలిసి నిద్రమత్తులో ఉన్న రాజు ముఖంపై దిండు పెట్టి అదిమి, ఊపిరాడకుండా చేసి చంపేశారు. అనంతరం వీధి లైట్లు ఆపేసి, మృతదేహాన్ని స్కూటీపై తీసుకెళ్లి ఎస్సీ కాలనీ సమీపంలో పడేశారు. రాజు అతిగా మద్యం తాగి, బండిపై నుంచి పడి చనిపోయినట్లు నమ్మించేందుకు మృతదేహం పక్కన అతని బైక్‌తో పాటు ఓ మద్యం సీసాను కూడా ఉంచారు. మరుసటి రోజు ఉదయం, స్థానికులు మృతదేహాన్ని గుర్తించడంతో మౌనిక ఏమీ తెలియనట్లు నటిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే, మృతదేహంపై ఎటువంటి గాయాలు లేకపోవడంతో పోలీసులకు అనుమానం వచ్చింది. పోస్టుమార్టం నివేదికలో ఊపిరాడక చనిపోయినట్లు తేలడంతో హత్యగా నిర్ధారించుకున్నారు. అనంతరం ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను, మౌనిక కాల్ డేటాను పరిశీలించగా అసలు బండారం బయటపడింది. పోలీసులు మౌనిక, ఆమె ప్రియుడు ఉదయ్‌తో పాటు హత్యకు సహకరించిన మరో వ్యక్తిని అరెస్టు చేశారు. క్షణికానందం కోసం కట్టుకున్న భర్తను చంపి తల్లి జైలుపాలు కావడంతో, ఇద్దరు చిన్నారులు అనాథలుగా మారారని బంధువులు కన్నీరుమున్నీరయ్యారు.

## నిగనిగలాడే కురుల కోసం ఐదు విటమిన్లు!

- **ఒత్తైన జుట్టుకు పోషకాహారమే కీలకం**
- **జుట్టు పెరుగుదలకు బయోటిన్ చాలా ముఖ్యం**
- **కొత్త కుదుళ్లను పెంచే విటమిన్ డి**
- **జుట్టుకు మెరుపు, ఆరోగ్యం కోసం విటమిన్ ఇ**
- **కొలాజెన్ ఉత్పత్తికి విటమిన్ సి అవసరం**
- **మందుల కన్నా సమతుల ఆహారమే ఉత్తమం**



**హైదరాబాద్ పెన్ పవర్:**ఒత్తైన, నిగనిగలాడే కురులు కావాలని చాలామంది కోరుకుంటారు. కానీ ప్రస్తుత జీవనశైలి, ఒత్తిడి, కాలుష్యం వంటి కారణాలతో జుట్టు సమస్యలు సర్వసాధారణంగా మారాయి. పైపూతలతో పాటు, జుట్టు ఆరోగ్యానికి సరైన పోషకాలు అందడం చాలా ముఖ్యం. ముఖ్యంగా కొన్ని రకాల విటమిన్లు జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

**జుట్టు పెరుగుదలకు అవసరమైన 5 ముఖ్య విటమిన్లు**

1. బయోటిన్ (విటమిన్ బి7): జుట్టు సంరక్షణ ఉత్పత్తులలో బయోటిన్‌ను తరచుగా చూస్తుంటాం. జుట్టు నిర్మాణానికి అవసరమైన కెరాటిన్ అనే ప్రొటీన్ ఉత్పత్తికి ఇది ఎంతగానో తోడ్పడుతుంది. బయోటిన్ లోపం వల్ల కురులు బలహీనపడి, సులభంగా విరిగిపోతాయి. గుడ్లు, బాదం, సాల్మన్ చేపలు, చిలకడదుంపల వంటి ఆహార పదార్థాలలో ఇది సహజంగా లభిస్తుంది.

2. విటమిన్ డి: శరీరంలో విటమిన్ డి తగ్గితే జుట్టు పలుచబడటానికి దారితీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇది కొత్త వెంట్రుకల కుదుళ్లు ఏర్పడటంలో సహాయపడుతుంది. రోజూ ఉదయం పూట 15 నిమిషాలు సూర్యరశ్మిలో ఉండటం ద్వారా లేదా పుట్టగొడుగులు, పాలు, కొవ్వు చేపల ద్వారా దీనిని పొందవచ్చు. లోపం ఎక్కువగా ఉంటే వైద్యుడి సలహా తీసుకోవాలి.


3. విటమిన్ ఇ: ఇది ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. తలకు రక్త ప్రసరణను మెరుగుపరచి, జుట్టు కుదుళ్లకు పోషణ అందిస్తుంది. తద్వారా జుట్టు వేగంగా పెరగడానికి సహాయపడుతుంది. బాదం, పొద్దుతిరుగుడు విత్తనాలు, అవకాడో, పాలకూర వంటి వాటిలో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది.

4. విటమిన్ ఏ: జుట్టుతో సహా శరీరంలోని అన్ని కణాల పెరుగుదలకు విటమిన్ ఎ అవసరం. ఇది తలపై సెబమ్ అనే సహజ నూనెను ఉత్పత్తి చేయడంలో సాయపడుతుంది. ఈ నూనె జుట్టును తేమగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. క్యారెట్లు, చిలకడదుంపలు, ఆకుకూరలలో ఇది అధికంగా లభిస్తుంది. అయితే, దీనిని మోతాదుకు మించి తీసుకోకూడదు.

5. విటమిన్ సి: ఇది రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా, జుట్టు బలంగా ఉండటానికి అవసరమైన కొలాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. అలాగే, శరీరం ఐరన్‌ను గ్రహించడానికి కూడా విటమిన్ సి చాలా అవసరం. నారింజ, జామ, స్ట్రాబెర్రీ, బ్రొకోలీ వంటి వాటిలో ఇది సమృద్ధిగా దొరుకుతుంది. ఈ విటమిన్లను కేవలం సప్లిమెంట్ల రూపంలోనే కాకుండా, సమతుల ఆహారం ద్వారా తీసుకోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. జుట్టు సమస్యలు తీవ్రంగా ఉంటే, వైద్యుడిని సంప్రదించి, వారి సలహా మేరకు మాత్రమే సప్లిమెంట్లు వాడాలి. ఆరోగ్యకరమైన జీవనశైలితో పాటు సరైన పోషకాలు అందిస్తే, మీ జుట్టు బలంగా, ఆరోగ్యంగా మారుతుంది.

# ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం.. ఇకపై ఆన్ లైన్‌లో బెట్టింగ్ పెడితే..

న్యూఢిల్లీ: ఆన్ లైన్ గేమింగ్ బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆన్ లైన్ బెట్టింగ్?ను ఇకపై తీవ్ర నేరంగా పరిగణించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. డిజిటల్ ప్లాట్?ఫామ్స్ వేదికగా బెట్టింగ్?కు పాల్పడితే శిక్ష తప్పదని, భారీ జరిమానాలు విధించే విధంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లును రూపొందించినట్లు కేంద్రం తెలిపింది. ఆన్ లైన్ గేమింగ్ బిల్లును బుధవారం లోక్ సభలో ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇకపై ఆన్ లైన్ గేమింగ్ ఫ్లాట్?ఫామ్స్?పై కేంద్రమే నేరుగా నిఘా పెట్టనుంది. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, వెబ్?సైట్స్ ఆగడాలకు మన దేశంలో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. చేపకు గాలం వేసినట్టు కొత్త కస్టమర్లకు మొదట్లో రూ. వందకు రూ. రెండొందలు.. రూ. వెయ్యికి రెండు వేలు, మూడు వేలు ఇస్తూ మెల్లిగా ఊబిలోకి లాగుతున్నారు.



ఈజీ మనీ కోసం అత్యాశతో కొందరు, వ్యసనాల బారిన పడి ఇంకొందరు.. పగలు, రాత్రి తేడా లేకుండా 24 నాలుగు గంటలూ ఆన్?లైన్? బెట్టింగ్?గేమ్స్?లో మునిగితేలుతున్నారు. గతంలో ఈ వ్యసనం కొంతమంది యువత వరకే పరిమితమవగా..ఇప్పుడది ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, సాఫ్ట్?వేర్?ఇంజినీర్లు, బ్యాంకర్లు..అనే తేడా లేకుండా ప్రతి రంగానికి చేరింది. అయితే..ఈ బెట్టింగ్?ఆడే ప్రతి వంద మందిలో దాదాపు 95 శాతం మంది చేతులు కాల్చుకుని, ఆర్థికంగా చితికిపోతున్నారు. డబ్బుల కోసం కొందరు అడ్డదారి తొక్కుతుండగా..అవమానంగా భావించేవారు తమ ప్రాణాలతోపాటు కుటుంబ సభ్యుల ప్రాణాలు బలి తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇకపై ఈ ఆన్ లైన్ బెట్టింగ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లుకు ఆమోదం తెలిపింది.

ఇక.. తెలంగాణలో ఆన్?లైన్ ?బెట్టింగ్? యాప్స్?పై నిషేధమున్నా కొత్తగా రోజుకో 4 బెట్టింగ్? యాప్స్? పుట్టుకొస్తున్నాయి. యూట్యూబ్?, సోషల్?మీడియా, వెబ్?సైట్లు ఓపెన్?చేయడమే ఆలస్యం బెట్టింగ్?యాప్స్ యాడ్స్? కనిపిస్తున్నాయి. ఏదైనా పెద్ద ఘటన.. లేదంటే కుటుంబ సభ్యులు వీటి బారినపడి బలైన చోట మాత్రమే ఫిర్యాదు ఆధారంగా పోలీసులు స్పందిస్తున్నారు. లేదంటే ఇది తమ పనికాదన్నట్టు లైట్?తీసుకుంటున్నారనే విమర్శలున్నాయి. దీంతో ఆన్?లైన్ ?బెట్టింగ్ ?నిర్వాహకులు రెచ్చిపోతున్నారు. ఒక్కరే వివిధ పేర్లతో బిజినెస్?నడిపిస్తున్నారు. కొత్త కస్టమర్లను పరిచయం చేసే రెగ్యులర్?కస్టమర్లకు డబ్బుల రూపంలో కమీషన్? ఇస్తుండడంతో ఒకరిద్వారా మరొకరు రోజుకు వందలు, వేల సంఖ్యలో కొత్తగా ఆన్?లైన్?బెట్టింగ్స్?, గేమ్స్?ఆడేందుకు రెడీ అవుతున్నారు.

# గంటల తరబడి నిరీక్షణ.. బస్తా దొరకడమూ గగనమే




**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. రోజంతా నిలుచున్నా యూరియా బస్తా దొరకడం కూడా గగనంగా మారింది. గత కొద్ది రోజులుగా సహకార సంఘాల కార్యాలయాల్లో గంటల తరబడి వేచి చేసినా దొరకడం లేదని అన్నదాతలు వాపోతున్నారు. రేయింబవళ్లూ అక్కడే ఉన్నప్పటికీ చివరకు యూరియా లేదన్న సమాధానంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. చెప్పులు క్యూలైన్ లో పెట్టి మరీ ఎదురు చూపులు చూస్తున్నారు. భారీ వర్షంలోనూ క్యూ లైన్ లో ఉండి ఎదురు చూస్తున్నారు. అధికారులు తమ గోడును పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కేటాయించిన యూరియాను విడుదల చేయాలని పార్లమెంటు ఆవరణలో కాంగ్రెస్ ఎంపీలు నేడు ఆందోళనకు దిగారు.

**బస్తా కూడా దొరకక...**

తెలంగాణకు కేటాయించిన యూరియాను బీజేపీ పాలిత ప్రాంతాలకు పంపుతున్నారంటూ కాంగ్రెస్ ఎంపీలు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపుతుందని ఎంపీలు ఆరోపించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై ఇన్ని రోజులు గడుస్తున్నా, వర్షాలు సమృద్ధిగా పడుతున్నప్పటికీ యూరియా కొరతతో రైతాంగం ఇబ్బందులు పడుతుంది. గంటల తరబడి క్యూ లో నిల్చున్నప్పటికీ తమ వంత వచ్చేసరికి బస్తా అయినా దొరకకపోతుందా? అన్న ఆశతో అన్నదాతలు పనులు మానుకుని సొసైటీ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నామని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. చివరకు ఒక్కొక్కరికి ఒక్క బస్తా ఇస్తుండటంతో అది సరిపోదని కూడా మరికొందరు వాపోతున్నారు.

**నాట్లు వేసి ఇన్ని రోజులవుతున్నా...**

రైతులు వరి నాట్లు వేసి నెలన్నర దాటుతున్నప్పటికీ యూరియా దొరకక ఇబ్బందులు పడుతున్నామని అన్నదాతలు ఆవేదన చెంతున్నారు. రేపు రా, మాపురా అంటూ తమను తిప్పుకుంటున్నారే తప్పించి యూరియా బస్తాలు ఇవ్వకుండా అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. అనేక ప్రాంతాల్లో యూరియా కోసం రైతులు రోడ్డెక్కి ఆందోళనకు దిగుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు కూడా రైతుల ఆందోళనలో పాలుపంచుకుంటున్నారు. ఎప్పుడూ లేనిది ఈ ఏడాది యూరియా కొరత ఎందుకు వచ్చిందని బీఆర్ఎస్ నేతలు నిలదీస్తున్నారు. మొత్తం మీద తెలంగాణలో యూరియా కొరతతో ఖరీఫ్ సీజన్ లో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం తాజాగా తెలంగాణకు యాభై వేల మెట్రిక్ టన్నులు సరఫరా చేస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. మరి ఏ మేరకు యూరియా సరఫరా అవుతుందన్నది చూడాలి

# వరద నీరు ముంచెత్తే అవకాశం... అలెర్ట్ గా ఉండాల్సిందే




**హైదరాబాద్ పెన్ పవర్:**ఉధృతంగా కృష్ణా, గోదావరి నదులకు వరద ప్రవాహం పెరిగింది. ప్రకాశం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసింది. ప్రకాశం బ్యారేజ్ వద్ద ఇన్ ఫ్లో ,ఔట్ ఫ్లో 4.01 లక్షల క్యూసెక్కులుగా ఉంది. శ్రీశైలం డ్యాం వద్ద ఇన్ ఫ్లో 3.42, ఔట్ ఫ్లో 4.04 లక్షల క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ వద్ద ఇన్ ఫ్లో 3.71, ఔట్ ఫ్లో 3.98 లక్షల క్యూసెక్కులుగా ఉంది. పులిచింతల వద్ద ఇన్ ఫ్లో 4.33, ఔట్ ఫ్లో 4.36 లక్షల క్యూసెక్కులుగా ఉంది. కృష్ణా నదితో పాటు గోదావరి నది కూడాపొంగిపొరలి ప్రవహిస్తుంది.

**వాగులు దాటే ప్రయత్నం చేయొద్దంటూ...**

భద్రాచలం వద్ద నీటి మట్టం 36.60 అడుగులకు చేరింది. ధవళేశ్వరం వద్ద ఇన్ ఫ్లో ,ఔట్ ఫ్లో 8.23 లక్షల క్యూసెక్కులుగా ఉందని నీటిపాదుల శాఖ అధికారులు తెలిపారు. కృష్ణా,గోదావరి,తుంగభద్ర నదిపరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరించారు. పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయవద్దంలూ ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. జిల్లా, మండల కేంద్ర కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి వరద ప్రవేశించే అవకాశమున్న గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు.

**కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో...**

ప్రకాశం బ్యారేజ్ కి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో కృష్ణానది పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. రేపల్లె , వేమూరు నియోజకవర్గ కరకట్టకు అనుకుని ఉన్న లంక గ్రామాల ప్రజలను అధికారులు నిరంతరం అప్రమత్తం చేయాలని తెలిపింది. కృష్ణానది కరకట్ట వెంబడి పరిస్థితిని అధికారులు ఎప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని పేర్కొంది. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని రెవిన్యూ అధికారులకు, పోలీసులకు ఆదేశాలు జారీ అయ్యాయి. రెవెన్యూ అధికారులకు సెలవులు రద్దు చేశారు. కరకట్ట ప్రాంతంలో గండి పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులకు సూచిస్తున్నారు. మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లో వేటకు వెళ్ళవద్దని హెచ్చరించారు. సోషల్ మీడియాలో జరిగే వదంతులను నమ్మవద్దని అధికారులు కోరారు. ఎటువంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

## మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి నివాసంలో ఆదాయపు పన్ను శాఖ సోదాలు

**హైదరాబాద్, నెల్లూరు, బెంగళూరు తదితర చోట్ల సోదాలు**

**సోదాలు చేపడుతున్న 15 బృందాలు**

**కొన్నేళ్లుగా సంస్థ చేసిన చెల్లింపులు, బకాయిలపై ఆరా**




హైదరాబాద్ పెన్ పవర్:మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి నివాసంలో ఆదాయపు పన్ను శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. డీఎస్ఆర్ గ్రూప్ కన్‌స్ట్రక్షన్ సంస్థతో లావాదేవీలు జరిపిన కారణంగా ఐటీ అధికారులు ఈ సోదాలు చేపట్టారు. సంస్థ సీఈవో సత్యనారాయణ రెడ్డి, ఎండీ సుధాకర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి ఇళ్లు, కార్యాలయాల్లో కూడా సోదాలు జరుగుతున్నాయి.హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఎస్ఆర్ నగర్, సూరారంతో పాటు నెల్లూరు, బెంగళూరు తదితర ప్రాంతాల్లో మొత్తం 15 బృందాలుగా విడిపోయి సోదాలు చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా సంస్థ చేసిన చెల్లింపులు, బకాయిలు వంటి అంశాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఉదయం 5 గంటల ప్రాంతం నుంచి సీఆర్పీఎఫ్ సెక్యూరిటీ మధ్య సోదాలు కొనసాగుతున్నాయి. సాయంత్రం వరకు ఈ సోదాలు కొనసాగే అవకాశం ఉంది.

## మా అత్త గారి తర్వాత ఆవిడే మా కుటుంబ పెద్ద: సీఎం చంద్రబాబు



హైదరాబాద్ పెన్ పవర్:నందమూరి కుటుంబంలో విషాదం నెలకొనడం తెలిసిందే. ఎన్టీఆర్ పెద్ద కుమారుడు నందమూరి జయకృష్ణ అర్ధాంగి పద్మజ నేడు తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నారు. పద్మజ వయసు 73 సంవత్సరాలు. ఆమె స్వయానా దగ్గుబాటి వెంకటేశ్వరరావు సోదరి. కాగా, హైదరాబాదులో నందమూరి పద్మజ భౌతికకాయానికి ఏపీ సీఎం చంద్రబాబు నివాళులు అర్పించారు. పద్మజ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ అత్త గారి తర్వాత పద్మజే కుటుంబ పెద్దగా ఉండేవారని తెలిపారు. తన పెళ్లి సమయంలోనూ పద్మజ-జయకృష్ణ దంపతులు అన్ని విషయాలు పర్యవేక్షించారని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. పద్మజ గారి మృతి ముఖ్యంగా జయకృష్ణ గారికి తీరని లోటు అని విచారం వ్యక్తం చేశారు. గతంలో తాను సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో జయకృష్ణ ఎగ్జిబిటర్ గా ఉండేవారని చంద్రబాబు వెల్లడించారు. ఎగ్జిబిటర్ గా ఆయన తనవద్దకు వస్తూపోతూ ఉండేవారని, ఆయన ద్వారానే తనకు ఎన్టీఆర్ కుటుంబంతో పరిచయం ఏర్పడిందని వివరించారు. ఇక, పద్మజ కూడా అందరితో కలిసిపోయేవారని, ఆమె మృతి ఎంతో వేదన కలిగిస్తోందని అన్నారు.

## బాలికను హత్య చేసింది వాడేనా? అక్కడే తిరుగుతున్నాడంటే?




హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్ కూకట్ పల్లిలో బాలిక హత్య కేసులో కీలక మలుపులు చోటు చేసుకుంటున్నాయి. కూకట్ పల్లిలో బాలిక హత్య కేసు సంచలనం కలిగించింది. ఇందులో ఒక అనుమానితుడిని అదుపులోకి తీసుకుని పోలీసులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. అపార్ట్ మెంట్లో ఉంటూ తన తల్లిదండ్రులు ఉద్యోగానికి వెళ్లిన అదను చూసి నిందితుడు దాడి అత్యాచారం చేసి హత్య చేసి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. నిన్న కూకట్ పల్లిలోని సంగీత్ నగర్ లో జరిగిన బాలిక హత్య సంచలనం కలిగించిన నేపథ్యంలో పోలీసులు విచారణను ముమ్మరం చేశారు.

**సీసీ కెమెరాలను పరిశీలించి...**

సీసీ కెమెరాలను కూడా పోలీసులు పరిశీలించారు. అయితే కొత్త వ్యక్తులు ఎవరూ ఇంట్లోకి రాలేదని పోలీసులు గుర్తించారు. ఒక వ్యక్తి మాత్రం అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు గుర్తించిన పోలీసులు ఆ యువకుడు బాలిక కుటుంబం ఉంటున్న ఇంట్లోనే అద్దెకు ఉంటున్నట్లు గుర్తించారు. అతనిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. తన భార్యకు అనారోగ్యానికి కారణం ఈ కుటుంబం అని భావించి కక్ష పెంచుకున్న యువకుడు బాలికను హత్య చేసి ఉంటాడని పోలీసులు ప్రాథమికంగా ఇక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది.

**ఇంట్లో ఎవరూ లేని సమయంలో...**

అనుమానంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలోనే బాలికపై అత్యాచారానికి ప్రయత్నించి బాలిక ప్రతిఘటించడంతో హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా ఒక నిర్ణయానికి వచ్చినట్లు చెబుతున్నారు. చుట్టుపక్కల వారిని కూడా పోలీసులు విచారించారు. డాగ్ స్క్వాడ్ ను కూడా రప్పించి నిందితుడి కోసం వెతికారు. కానీ చివరకు అక్కడే అద్దెకు ఉంటున్న యువకుడిపైనే అనుమానాలు బలపడటంతో అతనిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. అయితే దీనికి సంబంధించిన సమాచారం మాత్రం పోలీసులు అధికారికంగా ప్రకటించలేదు. మధ్యాహ్నానికి మీడియా సమావేశంలో వెల్లడించే అవకాశముంది.

## నిజామాబాద్‌లో గూఢచారి పావురం కలకలం.. అదుపులోకి తీసుకున్న పోలీసులు

- నిజామాబాద్ జిల్లా బోధన్‌లో పావురం కలకలం
- బాలుడికి అనుమానాస్పదంగా దొరికిన పక్షి
- పావురం కాలికి కోడ్ రింగ్, రెక్కలపై అక్షరాలు
- గూఢచారి పావురంగా అనుమానిస్తున్న గ్రామస్తులు
- పావురాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు



హైదరాబాద్ పెన్ పవర్:నిజామాబాద్ జిల్లాలోని బోధన్ మండలంలో ఒక పావురం తీవ్ర కలకలం రేపింది. ఆ పావురం కాలికి ఒక కోడ్ రింగ్ ఉండటం, దాని రెక్కలపై కొన్ని సంకేత అక్షరాలు రాసి ఉండటంతో అది గూఢచర్యానికి ఉపయోగించే పావురమనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

బోధన్ మండలం, భవానిపేట గ్రామంలో ఒక మైనర్ బాలుడికి ఈ పావురం అనుమానాస్పద స్థితిలో కనిపించింది. దానిని పట్టుకుని పరిశీలించగా, దాని కాలికి ఒక రింగ్, రెక్కల కింద కొన్ని అక్షరాలు ఉండటాన్ని గమనించాడు. వెంటనే ఈ విషయాన్ని గ్రామస్తుల దృష్టికి తీసుకువెళ్ళాడు. పావురాన్ని చూసిన గ్రామస్తులు అది సాధారణ పావురం కాదని, గూఢచర్యం కోసం వాడే పక్షి కావచ్చని అనుమానించారు. గ్రామస్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటీన గ్రామానికి చేరుకున్న పోలీసులు పావురాన్ని పరిశీలించారు. కాలికి రింగ్, రెక్కలపై అక్షరాలు ఉండటాన్ని గుర్తించారు. ఆ పావురాన్ని తమ అదుపులోకి తీసుకున్నారు. ఈ పావురం ఎక్కడి నుంచి వచ్చింది? దాని కాలికి ఉన్న రింగ్‌లోని కోడ్, రెక్కలపై ఉన్న అక్షరాల అర్థం ఏమిటనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.